గిరిజన భవన్‌కు స్థలాన్ని కేటాయించాలి

కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషాకు ఆహ్వానపత్రాన్ని అందిస్తున్న గిరిజన సంఘం నాయకులు

జనగామ, ఫిబ్రవరి 10 (నమస్తే తెలంగాణ) : గిరిజన భవన్‌కు స్థలాన్ని కేటాయించాలని గిరిజన సంఘం నాయకులు కలెక్టర్‌ను కోరారు. గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా ఈ నెల 15న జనగామలోని జూబ్లీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే ఉత్సవాలకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్‌ను ఆహ్వానిస్తూ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ కమిటీ చైర్మన్ డాక్టర్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జనగామలో గిరిజన భవన్‌కు సంబంధించిన జీవో విడుదలైన దృష్ట్యా వెంటనే స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ వైస్ చైర్మన్ అజ్మీర స్వామినాయక్, కోశాధికారి ధరావత్ శంకర్‌నాయక్, డాక్టర్ బాలాజీనాయక్, మాజీ ఎంపీపీ గోవర్ధన్ నాయక్, కార్యవర్గ సభ్యులు లాకావత్ నరేశ్‌నాయక్, యూత్ అధ్యక్షుడు కొర్ర రాజేందర్ నాయక్, కాలురామ్ నాయక్, బానోత్ నవీన్ నాయక్, భూక్యా వాసు నాయక్, బాణోత్ రవినాయక్, రమావత్ మీట్యా నాయక్, గుగులోత్ లచ్చిరామ్ పాల్గొన్నారు.

బచ్చన్నపేట తహసిల్‌ను పరిశీలించిన ఆర్డీవో

బచ్చన్నపేట, ఫిబ్రవరి 10 : మండల కేంద్రంలోని తహసిల్ ఆఫీస్‌ను సోమవారం జనగామ ఆర్డీవో గోపీరాం సందర్శించారు. కార్యాయలంలోని రికార్డులు పరిశీలించారు. పెండింగ్ ఫైళ్లపై తహసీల్దార్ ప్రకాశ్‌రావును అడిగి తెలుసుకున్నారు. అనంతరం గోపీరాం మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో రైతులకు సంబంధించిన భూ సమస్యలుంటే వెంటనే పరిష్కరించాలని సూచించారు.

సూర్య నమస్కారాల పోటీల్లో స్టేట్ ఫస్ట్

హాసినిని అభినందించిన గ్రామస్తులు

ప్రథమ బహుమతి పొందిన హాసినితో తండ్రి గణేశ్

బచ్చన్నపేట, ఫిబ్రవరి 10 : సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగిన శత సహస్ర సూర్య నమస్కారాల రాష్ట్ర స్థాయి పోటీల్లో మండలంలోని ఆలింపూర్‌కు చెందిన హాసిని ప్రథమ స్థానంలో నిలిచింది. 1232 సూర్య నమస్కారాలు చేసి విజేతగా నిలిచింది. 11 ఏళ్ల హాసిని సిద్దిపేటలో 6వ తరగతి చదువుతున్నది. తల్లిదండ్రులు భార్గవి, గణేశ్ ప్రోత్సాహంతో సూర్య నమస్కారాల పోటీల్లో రాణిస్తున్నది. గణేశ్ ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా మరో వైపు ట్రైనర్‌గా వ్యవహరించారు. పోటీల్లో పాల్గొని 760 నమస్కారాలు చేసి రాష్ట్ర స్థాయిలో 10వ స్థానంలో నిలిచారు. తండ్రి కూతుళ్లు ఇద్దరు రాష్ట్ర స్థాయిలో రాణించడంపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విజేతలను మాజీ ఎంపీటీసీ మసూద్, కొడవటూరు దేవస్థాన డైరెక్టర్ మంతపురి రాములు, కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు జ్యోతి భాస్కర్, గ్రామ అధ్యక్షుడు పాకాల కరుణాకర్,, నాయకులు పెద్దపాటి కరుణాకర్ రెడ్డి, పారుపల్లి పరమేశ్, నజీర్ అభినందించారు.

బీఆర్ఎస్ క్యాలెండర్, డెయిరీ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరింస్తున్న నాయకులు

చిల్పూరు, ఫిబ్రవరి 10 : స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆదేశాల మేరకు మండలంలోని చిన్నపెండ్యాలలో సోమవారం బీఆర్ఎస్ నూతన సంవత్సర క్యాలెండర్, డెయిరీని నాయకులు ఆవిష్కరించారు. మండల ఇన్‌చార్జి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ మాలోత్ రమేశ్‌నాయక్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ విజయానికి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ డైరెక్టర్లు బుత్తుల రాజన్‌బాబు, రంగు హరీశ్, నాయకులు శాగ వెంకటేశ్వర్లు, రాజు, అంజి, సురేశ్, బండి బాలరాజు, రవి, రొయ్యల రాజు, కొమురయ్య పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

డాక్యుమెంట్ పోయినది

నేను, కేమిడి జయమ్మ W/o యాకయ్య, R/o గ్రా॥ లక్ష్మీనారాయణపురం, మం॥ పాలకుర్తి, జి॥ జనగామ. మా యొక్క విన్నూరు గ్రామ వ్యవసాయ భూమి ఎ. 2-37 గుంటలు, సర్వే నెం. 605, 610, 612, ఒరిజినల్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ నెం. 1243/2014 గలది జనవరి 17న జనగామకు బ్యాంక్‌లోన్ పని నిమిత్తం పోయి వస్తుండగా పోయినది. దొరికినవారు దయచేసి సంప్ర: సెల్: 9347485283, 9182809036

BUILDING FOR SALE

★H.No: 2-6-75, Circuit House, Nakalgutta Hanamkonda, Ground floor Bldg, 160.7 Sq.yds, 1000 sqft RCC buildup area, East Facing, 1.15 Cr. Clear tittle, Brokers pls excuse. **Contact: 9949912347, 999896 12347, 63025 53816.**

NTW-332462

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777135
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి

జనగామ రూరల్, ఫిబ్రవరి 10 : మండలంలోని ఓబుల్ కేశ్వాపూర్–పెద్దపహాడ్ స్టేజీ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఓబుల్ కేశ్వాపూర్‌కు చెందిన దూసరి సత్యనారాయణ గౌడ్(70) తన వ్యవసాయ బావి వద్దకు వెళ్తుండగా బచ్చన్నపేట నుంచి జనగామకు వెళ్తున్న శ్రీనివాస్ రెడ్డికి చెందిన కారు ఢీకొంది. దీంతో సత్యనారాయణ గౌడ్ తీవ్రంగా గాయపడగా బాధితుడిని వెంటనే జనగామలోని దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ సత్యనారాయణగౌడ్ మృతి చెందాడని పోలీసులు తెలిపారు. కారు అతివేగంగా నడుపడంతోనే ప్రమాదం జరిగిందని వారు పేర్కొన్నారు. మృతుడి కుమారుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు విలేకరులతో పేర్కొన్నారు.

కారు ఢీకొని తొమ్మిది మందికి గాయాలు

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 10 : ఆటోను కారు ఢీకొన్న ఘటనలో తొమ్మిది మందికి గాయాలైన ఘటన వరంగల్–హైదరాబాద్ హైవేపై తాటికొండ క్రాస్ రోడ్డు వద్ద జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కొత్తపల్లికి చెందిన అవినాశ్ సోమవారం ఉదయం తన ఆటోలో ఏదునూరి వెంకటేశ్వర్లు అతడి భార్య, ముగ్గురు కూతుళ్లతోపాటు మరో ముగ్గురుని స్టేషన్ ఘన్‌పూర్ రైల్వే స్టేషన్‌కు తీసుకెళ్తున్నాడు. తాటికొండ క్రాస్ రోడ్ వద్ద గుర్తు తెలియని కారు ఢీకొనడంతో ఆటోడ్రైవర్ అవినాశ్‌తోపాటు వెంకటేశ్వర్లుకు తీవ్ర గాయాలవగా, మరో ఏడుగురికి స్వల్ప గాయాలయ్యాయి. బాధితులను చికిత్స కోసం వరంగల్‌లోని ఎంజీఎం దవాఖానకు తరలించారు. గుర్తు తెలియని కారు ఢీకొనడంతో ఈ దుర్ఘటన జరిగిందని బాధితులు విలేకరులకు తెలిపారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

జనగామ మున్సిపల్ మాజీ చైర్మన్ ప్రేమలతారెడ్డి

లోక్యతండాలో మాట్లాడుతున్న గాడిపల్లి ప్రేమలతారెడ్డి

ఎర్రగొల్లపహాడ్‌లో నినాదాలు చేస్తున్న నాయకులు

నర్మెట, ఫిబ్రవరి 10: బీఆర్ఎస్ పాలనలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కార్యకర్తలు కృషి చేయాలని జనగామ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గాడిపల్లి ప్రేమలతారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని లోక్యతండాలో బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ప్రేమలతారెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ అనేక వాగ్దానాలు చేసి అధికారంలో వచ్చాక విస్మరించిందన్నారు. స్థానిక ఎన్నికల్లో గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆమె వివరించారు. సమావేశంలో మాజీ సర్పంచ్‌లు రామిని శివరాజ్, లకావత్ కిరణ్‌నాయక్, మాజీ కౌన్సిలర్లు పేర్ని స్వరూప, అనిత, మాజీ మార్కెట్ డైరెక్టర్ సేవేల్లి మధు పాల్గొన్నారు.

స్థానిక పోరుకు బీఆర్ఎస్ సిద్ధం

కొన్నెలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

జనగామ రూరల్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి బీఆర్ఎస్ సిద్ధంగా ఉందని పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జిలు జూకంటి శ్రీశైలం, గాడిపల్లి ప్రేమలతారెడ్డి అన్నారు. జనగామ మండలంలోని ఎర్రగొల్లపహాడ్, పెద్దతండా(వై), అడవికేశ్వాపూర్, పెద్దతండా(ఎం) గ్రామాల్లో బీఆర్ఎస్ శ్రేణులతో సమావేశాలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక రైతుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. గోదావరి నదిలో నీళ్లున్నా దేవాదుల ఎత్తిపోతల పథకం ద్వారా చెరువులను నింపడం లేదని విమర్శించారు. దీంతో పంట పొలాలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిని రైతులకు వివరించి కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పాలని కోరారు. ఈ సమావేశాల్లో క్లస్టర్ ఇన్‌చార్జిలు, మాజీ కౌన్సిలర్లు పేర్ని స్వరూప, వాకుడోత్ అనిత, నీల యాదగిరి, గుర్రం నాగరాజు, సెవెల్లి మధు, పట్టణ యూత్ అధ్యక్షుడు ఉల్లెంగుల సందీప్, యెనగందుల కృష్ణ, దండు ఉపేందర్, అరుణ్, బొల్లం ఉదయ్, బిట్ల శంకర్, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు వంగాల రేణుక శంకర్, జయరాం, తేజావత్ కల్యాణి వినోద్, లచ్చు రాం నాయక్, స్వరూప వెంకటేశ్, పరశురాములు యాదవ్, కుమార్, శ్రీను, రాజు పాల్గొన్నారు.

పార్టీని మరింత బలోపేతం చేయాలి

బచ్చన్నపేట : గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసి స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చూపాలని క్లస్టర్ ఇన్‌చార్జిలు ముస్త్యాల దయాకర్, సమద్, మజీద్ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని కొన్నె, దబ్బగుంటపల్లి, నక్కవానిగూడెంలో బీఆర్ఎస్ కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ గ్రామాల్లో బూత్‌స్థాయి నుంచి అన్ని వార్డుల్లో పార్టీని విస్తరింప చేయాలన్నారు. బీఆర్ఎస్ పాలనలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ వెళ్లి వివరించాలని సూచించారు. ఈ సమావేశాల్లో నాయకులు భాస్కర్‌రెడ్డి, కోడూరి శివకుమార్‌గౌడ్, రామాంజనేయులు, బాల్‌రెడ్డి, సిద్ధారెడ్డి, సిద్ధిరాములు, స్వామి, జనార్ధన్ పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో పద్మశాలీలకు ప్రాధాన్యమివ్వాలి

రఘునాథపల్లి, ఫిబ్రవరి 10: స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని పార్టీల నాయకులు పద్మశాలి కులస్తులకు ప్రాధాన్యమిచ్చి సర్పంచ్, ఎంపీటీ స్థానాల్లో పోటీకి అవకాశం కల్పించాలని పద్మశాలి సంఘం రాష్ట్ర మీడియా కార్యదర్శి చింతకింది కృష్ణమూర్తి కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 2011 జనాభా లెక్కల ప్రకారం రాష్ట్రంలో 12 లక్షల మంది పద్మశాలీలు ఉన్నారని తెలిపారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన కులగణనలో అంతే జనాభా ఉన్నట్లు వెల్లడించడం శోచనీయమని కృష్ణమూర్తి పేర్కొన్నారు. 14 ఏళ్ల అనంతరం జరిగిన కులగణనలో పద్మశాలీల జనాభా మరింత పెరిగినా రాష్ట్ర ప్రభుత్వ తప్పుడు లెక్కలు చూపడం సరికాదన్నారు. కులగణనను రీసర్వే చేయాలని డిమాండ్ చేశారు. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేందుకు ప్రభుత్వం చట్టం చేయాలని కోరారు. లేకుంటే బీసీ సంఘాలతో ఉద్యమిస్తామని ఆయన స్పష్టం చేశారు.

గ్రామైక్య సంఘాల్లో నిధుల దుర్వినియోగంపై విచారణ

- వీవోఏల నుంచి రూ.11 లక్షలు రికవరీ
- మిగిలిన డబ్బులు ఈ నెల 20 వరకు చెల్లించాలని అధికారుల ఆదేశం

వడిచర్లలో విచారణ జరుపుతున్న అధికారులు

లింగాలఘనపురం, ఫిబ్రవరి 10 : మండలంలోని వడిచర్లలోని గ్రామైక్యసంఘాల్లో వీవోఏలు(విలేజ్ ఆర్గనైజింగ్ ఆఫీసర్లు) రూ.37 లక్షలు దుర్వినియోగం చేసినట్లు ఐకేపీ అధికారుల విచారణలో వెల్లడైంది. వడిచర్లలో సోమవారం గ్రామ సభ నిర్వహించారు. మదర్‌ధెరిస్సా, అంకిత గ్రామైక్య సంఘాల పరిధిలో 59 మహిళా పొదుపు సంఘాలున్నాయి. మదర్‌ధెరిస్సా వీవోఏ నజ్మా 14 సంఘాల నుంచి రూ.24 లక్షల 71 వేల 697, అంకిత వీవోఏ ప్రభాకర్ 10 సంఘాల నుంచి రూ.12 లక్షల 89 వేలు కాజేశారని విచారణలో వెల్లడైనట్లు అధికారులు తెలిపారు. మొత్తం 59 సంఘాలుండగా వీటిలోని 26 సంఘాల పరిధిలో రూ.37 లక్షలు కాజేశారని తేలిందన్నారు. ఈ నేపథ్యంలో నజ్మా నుంచి రూ.6 లక్షలు రికవరీ చేసి ఏడు సంఘాల్లో జమ చేశామన్నారు. ప్రభాకర్ నుంచి రూ.5.25 లక్షలు రికవరీ చేసి 10 సంఘాల్లో జమ చేశామన్నారు. ఇద్దరి నుంచి రూ.11 లక్షలు వసూలు చేశామన్నారు. మిగిలిన డబ్బులు ఈ నెల 20వ తేదీ వరకు చెల్లించాలని ఆదేశించారు. రికవరీ పూర్తయ్యాక జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం వీవోఏలపై చర్యలు తీసుకుంటామని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో డీపీఎంలు వరలక్ష్మి, వినితారెడ్డి, ఏపీఎం శంకరయ్య, జనగామ మార్కెట్ వైస్ చైర్మన్ కొల్లూరి శివకుమార్(నరసింహులు), ఆడిటర్లు రాధిక, శ్వేత పాల్గొన్నారు.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భక్తులకు సౌకర్యాలు కల్పించాలి

అధికారులతో జరిగిన సమీక్షలో కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా

వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్, అదనపు కలెక్టర్, అధికారులు

పాలకుర్తి, ఫిబ్రవరి 10: మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 25 నుంచి మార్చి 1వ తేదీ వరకు మండల కేంద్రంలో జరిగే మహాశివరాత్రి జాతర, బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అధికారులను ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలోని సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయ ఆవరణలో మహా శివరాత్రి జాతర ఏర్పాట్లపై అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, డీసీపీ రాజమహేంద్ర నాయక్‌తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలని అధికారులను కోరారు. తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్య సౌకర్యం కల్పించాలన్నారు. పాలకుర్తికి వచ్చే భక్తుల కోసం వివిధ రూట్లలో ఆర్టీసీ బస్సులను పెంచాలని సంబంధిత అధికారులను కోరారు. పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని డీసీపీని ఆదేశించారు. నిరంతరం విద్యుత్ సౌకర్యం అందించాలని, జాతరలో పారిశుధ్యానికి చర్యలు చేపట్టాలన్నారు. దోమల నివారణకు ఫాగింగ్‌తోపాటు క్లోరినేషన్, బ్లీచింగ్ ఫౌడర్ చల్లాలన్నారు. ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. లక్ష మందికి పైగా వచ్చే భక్తుల కోసం లడ్డు ప్రసాదాలు నాణ్యతగా అందించాలన్నారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో నిబంధనలకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని కలెక్టర్ సూచించారు. దైవ దర్శనానికి వచ్చే భక్తులకు బార్ కేడింగ్ చేపట్టాలన్నారు, ఈ నెల 22వ తేదీన మరోసారి జాతర ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ హనుమనాయక్, వర్ధన్నపేట ఏసీపీ అంబటి నర్సయ్య, డీపీవో స్వరూపారాణి, జిల్లా వైద్యాధికారి మల్లిఖార్జున్‌రావు, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్‌డీవో డీఎస్ వెంకన్న, డీఆర్‌డీవో ఎన్ వసంత, సీఐ గట్ల మహేందర్‌రెడ్డి, సంతోష్ రెడ్డి, డీఈఈ ఆశోక్, రాజేంద్ర, ఎఫ్ఎల్ చారి, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో ఆవుల రాములు, విద్యుత్ డీఈ రాంబాబు, ఏఈ రణధీర్‌రావు, ఎంపీవో రవీందర్, ఆర్‌టీసీ ఆర్ఎం శ్రీనివాస్‌రావు, ఆలయ ఈవోలు మోహన్‌బాబు, లక్ష్మీ ప్రసన్న, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు డీవీఆర్ శర్మ, అనిల్‌శర్మ, ఎస్సై పవన్‌కుమార్, ఏఈ ప్రశాంతి, డాక్టర్ సిద్ధార్థరెడ్డి, ఆశోక్‌రెడ్డి, శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శి వెంకటాచారి, లింగయ్య, అనిల్ పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు అండర్‌బ్రిడ్జి నిర్మించాలి

జనగామలో రిలే దీక్ష నిర్వహిస్తున్న మహిళలు

జనగామ, ఫిబ్రవరి 10 (నమస్తే తెలంగాణ) : జనగామ పట్టణంలోని హైదరాబాద్ ఎన్‌హెచ్ బైపాస్ రోడ్డుపై అండర్‌పాస్ బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహారదీక్షలు సోమవారం 18వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా నాయకురాలు కొండ వరలక్ష్మి మాట్లాడుతూ న్యాయమైన దీక్షలకు తమ సంఘం మద్దతు ఉంటుందన్నారు. ఈ ప్రాంతంలో ఉండే దళితులు, మైనార్టీ మహిళలు రోజువారీగా కూలి పనులు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని తెలిపారు. వారు పనికి వెళ్తూ వస్తున్న సమయం లో ప్రమాదాలకు గురికాకుండా ఉండేందుకు అండర్ బ్రిడ్జిని ఏర్పాటు చేయాలన్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించి బ్రిడ్జి మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షాడ సునీత, గణిపాక భిక్షపతి, పసులాది అనిత, గణిపాక అండాలు, లక్ష్మి, యాదమ్మ, బూ డిది ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ షార్ట్‌ఫిలిం తీసిన శ్రీధర్‌కు అవార్డు

అవార్డుతో అంబాల శ్రీకాంత్

దేవరుప్పుల, ఫిబ్రవరి 10: సౌమిత్ మీడియా అండ్ మోర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో జరిగిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివెల్ టా లెంట్ అవార్డు ప్రధానోత్సవాల్లో అంబాలకు శ్రీకాంత్‌కు పురస్కారం లభించింది. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న అంబాల శ్రీధర్ 'కూతురు ప్రేమతో..' షార్ట్‌ఫిలిం తీ యడంతో ఉత్తమ మెసేజ్ విభాగంలో అవార్డు లభించింది. హైదరాబాద్‌లోని పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీలో ఆదివారం రాత్రి జరిగిన వేడుకల్లో అవార్డు అందజేశారు. శ్రీకాంత్‌ను సహ ఉద్యోగులు అభినందించారు.

టెన్త్ విద్యార్థులకు ఆల్ ఇన్‌వన్ బుక్స్ పంపిణీ

పుస్తకాలను పంపిణీ చేస్తున్న లయన్స్‌క్లబ్ బాధ్యులు

దేవరుప్పుల, ఫిబ్రవరి 10: మండలంలోని పెదమడూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు సోమవారం దేవరుప్పుల లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆల్‌ఇన్‌వన్ పుస్తకాలను పంపిణీ చేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఈదునూరి నర్సింహారెడ్డి, జీఈటీ కోఆర్డినేటర్ పుట్ట హరికిషన్‌రెడ్డి మాట్లాడుతూ టెన్త్ వార్షిక పరీక్షలకు ఈ బుక్స్ ఎంతగానో దోహదపడుతాయన్నారు. విద్యార్థులు పట్టుదలతో చదివి మంచి మార్కులు సాధించాలని కోరారు. పతిభ చూపే విద్యార్థులకు తమవంతు చేయూత ఉంటుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆంజనేయులు, రవికాంత్, జ్యోతి, లయన్స్‌క్లబ్ ప్రధాన కార్యదర్శి బూత్కూరు అశోక్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు మర్రి పట్టాభిరాంరెడ్డి, ఈదునూరు వీరారెడ్డి, బూత్కూరు రాంమోహన్‌రెడ్డి, రాంచంద్రారెడ్డి పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య జీవితం యువతకు స్ఫూర్తిదాయకం

కడవెండిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

కొన్నెలో భూమి పూజ చేస్తున్న నాయకులు

దేవరుప్పుల, ఫిబ్రవరి 10: దున్నేవాడికే భూమి ఇవ్వాలని నాడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అసువులు బాసిన దొడ్డి కొమురయ్య జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి అన్నారు. మండలంలోని కడవెండికి చెందిన దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రను సీతారాంపురం గ్రామానికి చెందిన మహ్మద్ ఖాసీం సినిమాగా రూపొందిస్తున్న నేపథ్యంలో సోమవారం దొడ్డి కొమురయ్య స్మారక స్తూపం వద్ద షూటింగ్‌ను ప్రారంభించారు. యశస్వినీరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ పోరాటాల చరిత్రలో దొడ్డి కొమురయ్యకు ప్రత్యేక స్థానముందన్నారు. పోరాటయోధుడి జీవితాన్ని సినిమాగా తీస్తున్న ఖాసీంను ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పోతిరెడ్డి బెల్లినారెడ్డి, నాయకులు రెడ్డిరాజుల రమేశ్, లీనారెడ్డి, పులిగిల్ల వెంకన్న, మహ్మద్ జాకీర్, జక్కుల గంగరాజు, సాత్విక్ తదతరులు పాల్గొన్నారు.

కొన్నెలో విగ్రహ ప్రతిష్ఠాపనకు భూమిపూజ

బచ్చన్నపేట : రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ప్రతిష్ఠించేందుకు సోమవారం మండలంలోని కొన్నె గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కురుమ సంఘం మండల అధ్యక్షులు జూకంటి కిష్టయ్య, జిల్లా నాయకుడు బేజాడి సిద్దులు మాట్లాడారు. పెత్తందార్లకు వ్యతిరేకంగా పేదలకు భూములు పంచాలని నాడు తెలంగాణ సాయుధ పోరాటంలో అమరుడైన దొడ్డి కొమురయ్యను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. త్వరలోనే దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తామని పేర్కొన్నారు. అనంతరం విగ్రహ నిర్మాణం కమిటీ అధ్యక్షుడిగా ఎంటె శ్రీనివాస్, కురుమ సంఘం యువజన విభాగం అధ్యక్షుడిగా కర్రె మహేశ్‌ను ఎన్నుకున్నారు.

సక్రమంగా విధులు నిర్వర్తించకుంటే చర్యలు

గురుకుల పాఠశాల తనిఖీలో కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా

విద్యార్థినులతో మాట్లాడుతున్న కలెక్టర్

పాలకుర్తి, ఫిబ్రవరి 10: ఉపాధ్యాయునులు నిబంధనలకు అనుగుణంగా వ్యవహరించడంతో పాటు విద్యార్థులకు మెరుగైన విద్య అందించాలని, ఇందుకు భిన్నంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటామని కలెక్టర్ షేక్‌రిజ్వాన్‌బాషా స్పష్టం చేశారు. సోమవారం మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను సందర్శించారు. ఇటీవల విద్యార్థినులను కొట్టిన ఉపాధ్యాయురాలు రమాదేవిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేసి వివరణ తీసుకున్నారు. కలెక్టర్ మాట్లాడుతూ దీనిపై విచారణ జరిపి పరీక్షల అనంతరం చర్యలు తీసుకుంటామన్నారు. క్రమశిక్షణతోపాటు విద్యాబుద్ధులు నేర్పాల్సిన ఉపాధ్యాయునులు ఇలా ప్రవర్తించడం ఏమిటని ప్రశ్నించారు. ఆనంతరం పదో తరగతి విద్యార్థులతో మాట్లాడారు. వార్షిక పరీక్షల్లో 10/10 జీపీఏ సాధించాలని ఆయన కోరారు. నెల రోజుల్లో పరీక్షలు ఉన్నందున ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలన్నారు. వెనుకబడిన సబ్జెక్ట్‌లపై దృష్టి సారించాలన్నారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవో డీఎస్ వెంకన్న, తహసీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ రాకేశ్, ప్రిన్సిపాల్ సరస్వతి ఉన్నారు,

108 వాహనాన్ని వ